*ఆంధ్రప్రదేశ్ లో నివారించగల అంధత్వాన్ని నివారించడానికి*

# ఎపి ఆన్లైన్ మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సమిష్టి భాగస్వామ్యం

**ఎపిఆన్లైన్ (ఎపిటిఆన్లైన్ లిమిటెడ్ లో ఒక విభాగం)** తమ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ నేత్ర ఆరోగ్య కార్యక్రమంలో **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**తో సహకరించింది. నివారించగల అంధత్వ నివారణ మరియు కార్నియా మార్పిడి, గ్లకోమా, మెల్లకన్ను మరియు రెటీనా శస్త్రచికిత్సలవంటి జటిలమైన కంటి శస్త్రచికిత్సలతోసహా దీర్ఘకాల కంటి స్థితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత చికిత్స అందజేయడంపై దృష్టి కేంద్రీకరించబడినది.



*భాగస్వామ్యంపై సంతకం చేస్తూ ఎల్విపిఇఐ అధ్యక్షులు డా జి ఎస్ రావు మరియు ఇతర ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్లతో ఎపిటిఆన్లైన్ డైరెక్టర్ శ్రీ వి రాజన్న, ఎపిటిఆన్లైన్ సిఓఓ శ్రీ సతీష్ ఎలప్రోలు*

ఈ భాగస్వామ్యం ఇప్పుడు రెండవ సంవత్సరంలో ఉన్నది. ప్రతి సంవత్సరం 500 శస్త్రచికిత్సలు చేయడం మరియు 10,000కు పైగా పేదవారికి ఉచితంగా సమగ్ర కంటి సంరక్షణను అందించడం లక్ష్యం. ఈ రోగులు ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని తాడిగడపలో ఉన్న ఎల్విపిఇఐ కేవిసి ప్రాంగణంలో చికిత్స పొందుతారు.

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి

ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్వీపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్వీపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 20 ద్వితీయశ్రేణి కేంద్రాలు; 4 పట్టణ నగర మరియు 206 దృష్టి కేంద్రాలున్నాయి. మరిన్ని వివరాలకు సంస్థ వెబ్ సైట్ www.lvpei.org చూడండి.

**ఎపిఆన్లైన్**

ఎపిటిఆన్లైన్ లిమిటెడ్ ఒక ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) ప్రాజెక్టుగా 2002 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు టిసిఎస్ మధ్య ఒక జాయింట్ వెంచర్ గా ఏర్పాటు చేయబడింది. కంపెనీ తన వ్యాపార విభాగమయిన ఎపిఆన్లైన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తోంది.
పరిపాలనను ప్రజల ముంగిటికి తీసుకురావడానికి కంపెనీ స్థాపించారు. ప్రారంభించినప్పటినుంచి ఐటిని సులభమైన, సరళమైన మరియు మంచి పాలన సాధనంగా స్వీకరించడానికి ప్రభుత్వానికి సహాయం చేస్తున్నది. ఎపిఆన్లైన్ ఎపి రాష్ట్రంలో పౌరులకు ఎప్పుడైనా, ఎక్కడైనా గవర్నమెంట్ టు సిటిజన్ (జి2సి) మరియు బిజినెస్ టు సిటిజన్ (బి2సి) సేవలను బహుళ మార్గాలద్వారా అందిస్తున్నది. వ్యాపారవేత్తలు నిర్వహించే కియోస్కులద్వారా ఎపిఆన్లైన్ పౌరుల అవసరాలను తీరుస్తుంది మరియు డిజిటల్ జ్ఞానంలేని పౌరులు ఒక ప్రభుత్వ కార్యాలయానికి ప్రయాణం చేయవలసిన అవసరంలేకుండా ఎపిఆన్లైన్ జి2సి మరియు బి2సి ప్రత్యేక సేవలు రెండింటినీ వినియోగించుకునేలా చేస్తున్నది.

మరిన్ని వివరాలకు, దయచేసి https://aptonline.in సైట్ చూడండి.